




# మనం

## నల్లగొండ

### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం | 13 | జూన్ | 2026 | పేజీలు 6 | www.manamepaper.com


### దొంగ ఓట్ల తొలగింపునకు బూత్ లెవల్

# ఏజెంట్లు కృషి చేయాలి

### ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ బీఎల్ఏలకు అవగాహన

### శిక్షణ శిబిరంలో ఎమ్మెల్యే: మందుల సామేలు

**తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో శుక్రవారం తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీఎల్ఏలు (బూత్ లెవల్ ఏజెంట్లు) కోసం ప్రత్యేక అవగాహన శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ముఖ్య అతిథిగా హాజరై బీఎల్ఏలకు ఎన్నికల జాబితాల సవరణ, ఓటర్ల నమోదు, ప్రత్యేక సమగ్ర పునశ్చరణ ప్రక్రియపై దిశానిర్దేశం చేశారు.**

తిరుమలగిరి:జూన్ 12 (మనం న్యూస్) ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాలు, పట్టణాల్లో ఎన్నికల జాబితాల్లో ఉన్న అర్హతలేని, నకిలీ మరియు దొంగ ఓట్లను గుర్తించి తొలగించే బాధ్యతలో బూత్ లెవల్ ఏజెంట్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. అదే సమయంలో అర్హులైన ప్రతి ఓటరిని గుర్తించి కొత్త ఓట్ల నమోదుకు కృషి చేయాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ఎన్నికల జాబితాలు పారదర్శకంగా, ఖచ్చితంగా ఉండేలా పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం చేపడుతున్న ప్రత్యేక సమగ్ర పునశ్చరణ (సర్) కార్యక్రమానికి సంబంధించి పార్టీ నాయకులు, బీఎల్ఏలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఓటర్లకు తలెత్తే సందేహాలను నివృత్తి చేస్తూ వారికి అవసరమైన

- మిగతా 2లో..



### ప్రతి శుక్రవారం

# డ్రైడే నిర్వహించాలి

### కలెక్టర్ అనురాగ్ జయంతి

**డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని ప్రతి శుక్రవారం నిర్వహించాలనీ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ 7వ వార్డులో నిర్వహించిన "డ్రై డే ఫ్రైడే" కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పాల్గొన్నారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో జిల్లాలో ప్రతి వారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.**

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 12 ( మనం న్యూస్) : ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరం అని అన్నారు. ఇళ్లలోని నీటి ట్యాంకులు, పాత డబ్బాలు, పాత్రలు వంటి వాటిలో నిల్వ ఉండే నీటిని పూర్తిగా తొలగించి శుభ్రపరచాలని సూచించారు. అలాగే కూలర్లను తరచుగా శుభ్రం చేయడం, కొబ్బరి చెక్కలు, పాత టైర్లు వంటి వ్యర్థాలను తొలగించడం ద్వారా దోమల పెరుగుదలను అరికట్టవచ్చన్నారు. ప్రతి కాలనీలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడంతో పాటు దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా డెంగ్యూ వ్యాధికి కారణమయ్యే దోమలు శుభ్రమైన నిల్వ నీటిలోనే పెరుగుతాయని, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు

- మిగతా 2లో..



# అకాల వర్షం .. అపార నష్టం

### అకాల వర్షానికి నేలకొరిగిన నిమ్మ తోట

### గోపాలపురం రైతుకు భారీ నష్టం.. 50 శాతం చెట్లు కూలిపోవడంతో ఆవేదన

నాగారం, జూన్ 12. మనం న్యూస్ : నాగారం మండల పరిధిలోని ఆవాస గ్రామం గోపాలపురానికి చెందిన రైతు బద్దం వెంకటరెడ్డికి చెందిన మూడు ఎకరాల నిమ్మ తోట గురువారం కురిసిన అకాల వర్షం, ఈదురుగాలుల ధాటికి

- మిగతా 2లో..



# దొంగ ఓట్ల తొలగింపునకు బూత్ లెవల్ ఏజెంట్లు కృషి చేయాలి

మొదటి పేజీ తరువాయి

సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల జాబితాల్లో జరిగే మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను నిశితంగా పరిశీలించాలని, ప్రతి బూత్ పరిధిలో ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా ధృవీకరించాలని పేర్కొన్నారు. శిక్షణ శిబిరంలో ఎన్నికల నిబంధనలు, బీఎల్ఏల బాధ్యతలు, ఓటర్ల నమోదు ప్రక్రియ, ఫారం దరఖాస్తుల సమర్పణ, అభ్యంతరాల నమోదు వంటి అంశాలపై నాయకులు వివరించారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి హాజరైన కాంగ్రెస్ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, బీఎల్ఏలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నికల జాబితాల ప్రక్షాళనతో పాటు అర్హులైన ప్రతి ఓటరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

తీసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కాలనీలలో ఉన్న ఓపెన్ డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేయాలని అధికారులకు సూచించారు.దోమల నివారణ చర్యలను నిరంతరం కొనసాగించాలని చెప్పారు.అనంతరం కాలనీలో అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, మున్సిపల్ సిబ్బందితో వీలైనంత త్వరగా డ్రైనేజీ వ్యవస్థ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, స్థానిక ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం .. అపార నష్టం

మొదటి పేజీ తరువాయి

తీవ్రంగా దెబ్బతింది. తోటలోని దాదాపు 50 శాతం నిమ్మ చెట్లు నేలకొరిగి కూలిపోయాయి.ఏళ్ల తరబడి శ్రమించి పెంచుకున్న నిమ్మ తోట ఒక్కసారిగా దెబ్బతినడంతో రైతు వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చెట్లు నేలకొరగడంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం పడటంతో పాటు భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని తెలిపారు.అకాల వర్షాలు, బలమైన గాలుల కారణంగా పంటలు, తోటలు దెబ్బతిన్న నేపథ్యంలో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలోపరిశీలించి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం తరపున తగినపరిహారంఅందించాలని రైతు కోరుతున్నారు.



# జర్నలిస్ట్ పాలకూరి శేఖర్‌కు సీపీఎం నాయకుల నివాళి

నల్గొండ –జూన్ 12 ( మనం న్యూస్) : సీనియర్ జర్నలిస్ట్ పాలకూరి శేఖర్ పార్థివ దేహంపై పూలమాలలు వేసి సీపీఎం జిల్లా, పట్టణ నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ శేఖర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, జర్నలిజం రంగానికి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. పలువురు ప్రజా సంఘాల నాయకులు, పాత్రికేయులు, అభిమానులు అంతిమయాత్రలో పాల్గొని తమ నివాళులు అర్పించారు. పాలకూరి శేఖర్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం ప్రసాదించాలని కోరుకుంటూ సీపీఎం నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం,జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, నల్లగొండ పట్టణ,మండల కార్యదర్శులు దండెంపల్లి సత్తయ్య, నలపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు బొల్లు రవీందర్, పాల్గొన్నారు.



## దండు మైసమ్మ ఆలయ హుండీ లెక్కింపు

ఆత్మకూర్ ఎస్. జూన్ 12 మనం న్యూస్ : మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో గల శ్రీ దండు మైసమ్మ దేవస్థానం యొక్క హుండి లెక్కింపును శుక్రవారం నిర్వహించారు. ఆరు నెలల ఏడు రోజులకు గాను హుండి ఆదాయం 10,28,205/- రూపాయలు వచ్చినట్లు ఆలయ ఈవో జయరామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా డివిజనల్ ఇనిస్పెక్టర్ డి. సుమతి, ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ తంగళ్ల కర్ణాకర్ రెడ్డి, కమిటీ సభ్యులు, దేవస్థానం సిబ్బంది మరియు భక్తులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.





## స్వేరోస్ కాపుగల్లు గ్రామ కమిటీని ఎన్నిక

కోదాడ, జూన్ 12(మనం న్యూస్): స్వేరోస్ కోదాడ మండల అధ్యక్షులు పాముల రాకేష్ ఆధ్వర్యంలో కాపుగల్లు స్వేరోస్ గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చెరుకుపల్లి కిరణ్ మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆలోచనలో నుంచి పుట్టిన స్వేరోస్ అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం అనే నినాదంతో అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. స్వేరోస్ చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గయ్య ఆదేశానుసారం కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన స్వేరోస్ కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఎన్నికైన నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వేరో సిద్ధాంతాలను పాటిస్తూ నెట్వర్క్ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కాపుగల్లు గ్రామ కమిటీ అధ్యక్షులుగా జిల్లపల్లి గౌతమ్, ప్రధాన కార్యదర్శిగా జిల్లపల్లి దివ్య, ట్రెజరరీగా కూచిపూడి వసంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా చెరుకుపల్లి చందన, తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లపల్లి సుష్మ, జిల్లపల్లి భవ్య, చెరుకుపల్లి సంతోష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ధర్నాకు తరలి వెళ్లిన కార్మికులు

కోదాడ//నడిగూడెం ,జూన్ 12(మనం న్యూస్): నడిగూడెం మండలం నుంచి సూర్యాపేట కలెక్టర్ ఆఫీస్ లో జరుగు ధర్నాకు వెళ్లిన గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ అధ్యక్షులు షేక్ సుభాని, సిమట నాగరాజు, వీరస్వామి, సూర్యనారాయణ ,వెంకన్న, వెంకటమ్మ, గురవయ్య, అనిల్ ,శ్రీకాంత్, కమలాకర్, అశోక్ ,శీను ,మన్సూర్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులను బతికిద్దాం : సర్పంచ్ దున్నా

నడిగూడెం//కోదాడ, జూన్ 12(మనం న్యూస్): ప్రభుత్వ బడులలో విద్యార్థులను చేర్పించి ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ప్రజలందరూ సహకరించాలని నడిగూడెం గ్రామ సర్పంచి దున్నా శ్రీనివాస్ కోరారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలో శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల ఉపాధ్యాయులు నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యకు సంబంధించిన అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ డిజిటల్ విద్య అమలు చేస్తూ విద్యా బోధనపై ప్రత్యేక శ్రద్ధ వస్తుందని తెలిపారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు నియోజకవర్గంలోని పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కత్తి వెంకటేశ్వర్లు, కె అహల్యాదేవి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## బడి ఈడు పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్య అందించాలి

### పిల్లల చేతుల్లో పనిముట్లు కాదు,పుస్తకాలు ఉండాలి

**బీఆర్ఎస్ నాయకుడు రాపోలు నవీన్ కుమార్**

నేరేడుచర్ల జూన్ 12 మనం న్యూస్ : భారతదేశ భవిష్యత్తు పిల్లల చేతుల్లో ఉందని, వారి చేతుల్లో పుస్తకాలు ఉండాలి గాని పనిముట్లు కాదని బడి ఈడు పిల్లలందరికీ నిర్బంధ విద్య అందించాలని బీఆర్ఎస్ హుజూర్నగర్ నియోజకవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ శుక్రవారం అన్నారు. ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ఇటుక బట్టిలో ఉన్న పిల్లలకు చదువు విలువ గురించి వివరించారు. ప్రతి చిన్నారికి విద్య, స్వేచ్ఛ, సురక్షిత బాల్యం అందించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పెరుమాళ్ళ సతీష్ కుమార్ షేక్ నాగుల్ మీరా అరె శ్రీకాంత్ పోలే అనిల్ కుమార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు

### డ్రగ్స్ తో జీవితం మసి వాటిని మానేస్తే ఖుషీ

పాలకీడు జూన్ 12 (మనం న్యూస్) : డ్రగ్స్ వద్దు జీవితంముద్దు డ్రగ్స్ తో జీవితం మసి వాటిని మానేస్తే ఖుషీ ఎస్ ఐ కోటేష్ అన్నారు.ప్రజాపాలనబిప్రగతిప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా ఎస్పి నరసింహ ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్ఐ కోటేష్ మాట్లాడుతూ.... మన సమాజం నుండి డ్రగ్స్, గంజాయిని నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉన్నది అన్నారు, గంజాయి వియోగం వల్ల మన పిల్లలు, యువత అనారోగ్యాలకు గురైతున్నారు, దీని వల్ల బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు అన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో అందరూ భాగస్వామ్యమై పోలీసు వారికి సమాచారం ఇవ్వాలి తెలిపారు. పోలీసు నిత్యం తనిఖీలు నిర్వహిస్తుంది, గంజాయి అలవాటు, రవాణా పై నిఘా ఉంచాం అని పేర్కొన్నారు అనంతరం స్థానిక ప్రజలతో డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రజాపాలనబిప్రగతిప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు పాలకవీడు మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు స్థానిక ఎస్ఐ కోటేష్ మాట్లాడుతూ మన సమాజం నుండి డ్రగ్స్, గంజాయిని నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉన్నది అన్నారు, గంజాయి వియోగం వల్ల మన పిల్లలు, యువత అనారోగ్యాలకు గురైతున్నారు, దీని వల్ల బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు అన్నారు. అనంతరం స్థానిక ప్రజలతో డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐగా నందగిరి వెంకటేశం



చౌటుప్పల్, జూన్ 12(మనం న్యూస్) : చౌటుప్పల్ మండలపరిధిలోని రెడ్డిబావి గ్రామానికి చెందిన నందగిరి వెంకటేశం చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. జాతీయ రహదారిపై పెరుగుతున్న వాహన రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపడ్తామని తెలిపారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు ప్రమాదాల నివారణకు కృషిచేస్తామని తెలిపారు.

## జీవితం విలువైనది.. డ్రగ్స్‌కు బానిస కావొద్దు

### స్థానిక యువకులతో ప్రతిజ్ఞ చేయించిన ఎస్ఐ సైదిరెడ్డి



నేరేడుచర్ల జూన్ 12 మనం న్యూస్ : అన్నింటికంటే మానవ జీవితం విలువైనదని అంతటి అద్భుత జీవితాన్ని డ్రగ్స్ కు బానిస చేయవద్దు అని నేరేడుచర్ల ఎస్సై సైదిరెడ్డి అన్నారు. నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో గల జాన్ పహాడ్ రోడ్డు నందు యువతకు డ్రగ్స్ గంజాయి మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాలను శుక్రవారం వివరించారు. ప్రజాపాలన ప్రగతిప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు నేరేడుచర్ల మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు స్థానిక ఎస్ఐ హాజరై మాట్లాడారు. మన సమాజం నుండి డ్రగ్స్, గంజాయిని నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉన్నది అన్నారు, గంజాయి వియోగం వల్ల మన పిల్లలు, యువత అనారోగ్యాలకు గురైతున్నారు, దీని వల్ల బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు అన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో అందరూ భాగస్వామ్యమై పోలీసు వారికి సమాచారం ఇవ్వాలి అన్నారు. పోలీసు నిత్యం తనిఖీలు నిర్వహిస్తుంది, గంజాయి అలవాటు, రవాణా పై నిఘా ఉంచాం. అనంతరం స్థానిక ప్రజలతో డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు.

## విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించాలి

### మధ్యాహ్న భోజన పథక ఏజెన్సీ సభ్యులకు శిక్షణ



నేరేడుచర్ల జూన్ 12 మనం న్యూస్ : పీఎంశ్రీ జడ్.పి.హెచ్.ఎస్ నేరేడుచర్ల నందు మండల పరిధి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, ఎల్ శ్రీనివాసరావు నేతృత్వంలో మధ్యాహ్న భోజన పథక నిర్వహణపై ఉన్నత పాఠశాలలు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆయా పాఠశాలల మధ్యాహ్న భోజన పథక ఏజెన్సీ వారికి మధ్యాహ్న భోజన నిర్వహణపై శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెనూలో సూచించిన ప్రకారం వంటలను చేయు విధానానికి సంబంధించిన పి పి టి లను టీవీల్లో తిలకింపజేసి,బ్రోచర్లను అందించి అవగాహన కల్పించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ ఎం బాలు మాట్లాడుతూ పలు సూచనలు చేశారు విద్యార్థులకు పోషకాలు, నాణ్యతతో కూడిన ఆహారం రుచికరంగా తయారుచేసి వడ్డించాలని, పాఠశాలలు ప్రారంభమవుతున్నందున వంట సామగ్రి, వంటగది పరిసరాలు నిత్యం శుభ్రంగా ఉంచుకోవాలని మంచినీటి ట్యాంకుల శుభ్రతకోసం చర్యలు తీసుకోవాలని తెలిపారు కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పి సత్యనారాయణ రెడ్డి, పరశురాములు రవీందర్ రెడ్డి ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం లు ఎం శ్రీనివాస్ రెడ్డి చల్లా వెంకటేశ్వరరావు ఆర్ పి లు పి శ్రీధర్ వై సత్యనారాయణ రెడ్డి ఆర్ శ్రీనయ్య సిఆర్పిలు శ్రీనివాస్ రెడ్డి ప్రవీణ్ పద్మ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

### రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో

## సైబర్ నేరాలపై అవగాహన




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి జూన్ 12 (మనం న్యూస్) : డిజిటల్ బ్యాంకింగ్ సేవలను వినియోగించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) అధికారులు సూచించారు. ఆర్‌బీఐ హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం, యాదాద్రి భువనగిరి లీడ్ బ్యాంక్ కార్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరిలోని టైమ్స్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన “ఈ-బాట్” అవగాహన కార్యక్రమంలో విద్యార్థులకు డిజిటల్ చెల్లింపులు, యూపీఐ వినియోగం, సురక్షిత ఆన్‌లైన్ బ్యాంకింగ్ పద్ధతులపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాలకు గురికాకుండా ఓటీపీలు, పాస్‌వర్డ్లు, పిన్ నంబర్లను ఇతరులతో పంచుకోరాదని, అనుమానాస్పద లింకులు, కాల్స్, సందేశాలకు స్పందించవద్దని సూచించారు. సైబర్ మోసానికి గురైనట్లయితే వెంటనే 1930 హెల్ప్‌లైన్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఐ అధికారులు అనుపమ శిండే, మనోజ్ కుమార్ గరిపల్లి, లీడ్ బ్యాంక్ అధికారి శ్రీనివాస్, ఎఫ్ఎల్‌సీ కౌన్సిలర్లు సాయి కుమార్, అనిల్, నరేష్, విద్యార్థులు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

### మార్చురీలో గుర్తుతెలియని మృతదేహం



సూర్యాపేట, జూన్ 12, మనం న్యూస్: జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలోని మార్చురీలో గుర్తుతెలియని మృతదేహం ఉందని ఎవరైనా మృతదేహాన్ని గుర్తించి సూర్యాపేట టౌన్ పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వగలరని పట్టణ పోలీసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గుర్తించిన వారు చరవాణి సంఖ్య 8712686035, 87126 80134 లను సంప్రదించవచ్చునన్నారు.

# ప్రత్యేక ఆర్డినెన్స్ తో టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి



సూర్యాపేట జూన్ 12 (మనం ప్రతినిధి) : ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపునిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ జారీ చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యామా రమేశ్, జూలకంటి వెంకట్ రెడ్డిలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆ సంఘ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 30000 మంది ఉపాధ్యాయులు టెట్ పాస్ కావాల్సిన అవసరం ఉందని 1 ఏప్రిల్ ,2010 పూర్వం న్యాయ బద్ధంగా నోటిఫికేషన్ వచ్చి నియామకం అయిన ఉపాధ్యాయులకు ఆనాడు టెట్ అవసరం లేదు అని స్పష్టంగా ఆనాటి ప్రభుత్వం తెలపడం జరిగిందని గుర్తు చేశారు. 1 ఏప్రిల్ ,2010 విద్యా హక్కు రూల్స్ కు అనుగుణంగా యన్ సీ టీ ఈ , టెట్ నిబంధనలు చేర్చింది. ఈ నిబంధనల ఆధారంగానే సుప్రీం కోర్ట్ తీర్పు ఇచ్చింది. ఇది ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు అన్యాయం కల్గిస్తుంది. గత 30 సంవత్సరాలనుండి ఉపాధ్యాయులు ఎంపిక చేసుకున్న విషయం లో భోదిస్తున్నారు.టెట్ లో మాత్రం అన్ని విషయాలు కలిపి పరీక్షలు పెట్టడం జరుగుతుంది. భాషా ఉపాధ్యాయులు, ఇతర సబ్జెక్టు ఉపాధ్యాయులు కూడా తమ బోధన కు సంబంధం లేని సబ్జెక్టు చదవి పరీక్షలు రాయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటప్పుడు ప్రత్యేకంగా టెట్ ఎన్ని సార్లు పెట్టిన ప్రయోజనం లేదు. పైగా యన్ సీ ఈ ఆర్ టి, యస్ సీ ఈ ఆర్ టీ ల ఆధ్వర్యంలో, దీక్ష , నిష్ట లాంటి అనేక ఆన్లైన్ వృత్యంతర శిక్షణ ఇస్తూనే ఉన్నారు.తద్వారా సమకాలిన పరిస్థితులకు అనుగుణంగా ఉపాధ్యాయులు నేర్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి చేయడం అసంబద్ధ నిర్ణయంగా తపస్ అనేక మార్లు ప్రభుత్వాలకు నివేదించింది . తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ద్వారా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్డినెన్స్ తెచ్చి 1 ఏప్రిల్ , 2010 కన్న ముందు వేసిన నోటిఫికేషన్ ద్వారా నియామకాలు అయిన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం ను ఒప్పించేలా తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని వెల్లడించారు.ఈ సమావేశంలో తపస్ జిల్లా కోశాధికారి సురభి శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు బైరు తిరుమలేష్, జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి జితేందర్ రెడ్డి, అమరవాది బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# బడి అంటే భయం కాదు



సూర్యాపేట టౌన్, జూన్ 12, మనం న్యూస్: బడి అంటే భయం కాదు ఇష్టపడేలా చిన్నారుల కోసం నూతన విద్యా వేదిక అని ఆల్ఫాబెట్స్ స్కూల్ ఇంచార్జ్ బి రమణ తెలిపా రు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీరామ్ నగర్, విమానం ట్యాంక్ కాలనీ రోడ్డు నందు నూతనంగా, ఆధునిక విద్యా విధానాలతో పాటు ఆటల ద్వారా నేర్చుకునే అవకాశాలను అందిస్తూ పిల్లల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించే దుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన విద్యను అందించే విద్యాసంస్థలను ఎంపిక చేసుకోవాలని బుధవారం ప్రారంభించిన పాఠశాల ఇంచార్జ్ సూచించారు. ప్లే గ్రూప్ నుంచి యూకేజీ వరకు అడ్మిషన్లు కొనసాగుతున్నాయని, ఆసక్తి గల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.



# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## ఐఎన్‌టీయుసీ రాష్ట్ర నాయకులు బోయ రామచంద్రం

చౌటుప్పల్, జూన్ 12(మనం న్యూస్) : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఐఎన్‌టీయుసీ రాష్ట్ర నాయకులు బోయ రామచంద్రం ప్రభుత్వాన్ని కోరారు. చౌటుప్పల్ పట్టణకేంద్రంలో భవన నిర్మాణ కార్మికులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శుక్రవారం 8వ రోజు కొనసాగింది. ఈ సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. అనంతరం భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తహశీల్దార్ వీరాబాయిలకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు గుణమోని రాములు, బొల్లమోని నర్సింహా, చుక్క యాదయ్య, ఎర్రం శ్రీనివాస్, నెల్లికంటి నర్సింహా, కలకుంట్ల శివకుమార్, జువ్వి యాదయ్య, ఉబ్బు యాదయ్య, కడుపు నర్సింహా, లింగస్వామి, పగిళ్ల రాజు, బక్క కిషన్, సొప్పరి లింగస్వామి, గజ్జెల రాజు, పిట్టల దుర్గయ్య, నకిరేకంటి సుక్కయ్య, జాజుల బిక్షపతి, రమణగోని వెంకటేశం, రమేశ్, పాపయ్య, సుభాశ్, గాలయ్య, వెంకటేశం, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణను సక్రమంగా చేపట్టాలి

## డీపీఓ కె.శ్రీనివాస్‌రెడ్డి



చౌటుప్పల్, జూన్ 12(మనం న్యూస్) : గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణను సక్రమంగా చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి కె.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలపరిధిలోని అంకిరెడ్డిగూడెం గ్రామాన్ని ఆయన సందర్శించారు. డ్రై డే-ఫ్రై డే కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పరిసరాలను సందర్శించి పరిశీలించారు. నీటి తొట్లల్లో నిల్వ ఉన్న మురుగునీటిని పారబోయించారు. స్థానిక ఝాన్సీభాయి మహిళా సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బుక్ బైండింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామంలోని వన నర్సరీని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామ పరిసరాలను చెత్తాచెదారం లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిశుభ్రత ద్వారానే గ్రామ-స్తులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుర్వి మల్లేశ్‌గౌడ్, ఎంపీఓ అంజిరెడ్డి, ఉపసర్పంచ్ వల్లందాసు మహేశ్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి గంగాపురం పాండుగౌడ్, వార్డుసభ్యులు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామస్తులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.




# డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన

చిలుకూరు జూన్ 12(మనం న్యూస్): ప్రజాపాలనబిప్రగతిప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా ఎస్పి నరసింహ ఆదేశాల మేరకు చిలుకూరు మండల సీతారాంపురం గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు స్థానిక ఎస్ఐ హనుమా నాయక్ హాజరై మాట్లాడారు. మన సమాజం నుండి డ్రగ్స్, గంజాయిని నిర్మూలించాల్సిన బాధ్యత అందరిపై ఉన్నది అన్నారు, గంజాయి వియోగం వల్ల మన పిల్లలు, యువత అనారోగ్యాలకు గురైతున్నారు, దీని వల్ల బంగారు భవిష్యత్తును కోల్పోతున్నారు అన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో అందరూ భాగస్వామ్యమై పోలీసు వారికి సమాచారం ఇవ్వాలి అన్నారు. పోలీసు నిత్యం తనిఖీలు నిర్వహిస్తారని, గంజాయి అలవాటు,రవాణా పై నిఘా ఉంచాం.అనంతరం స్థానిక ప్రజలతో డ్రగ్స్ నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు.

# ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రమండలి ఆధ్వర్యంలో పెరిక కార్పొరేషన్ చైర్మన్ సన్మానం

చిలుకూరు,జూన్12(మనం న్యూస్) : చిలుకూరు మండల పరిధిలోని రామచంద్రానగర్ గ్రామంలో తొలి తెలంగాణ రాష్ట్ర పెరిక కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన దొంగరి వెంకటేశ్వర్లు (డీవీ)ని ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. గెజిటెడు ప్రధానోపాధ్యాయులు వసుకుల రామారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని ఏ సమయంలో మీకు అందుబాటులో ఉంటానని ఈ కార్యక్రమానికి ఆహ్వానించినందుకు సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయ మిత్రమండలి కీత.సత్యనారాయణ, రవి,సుందరి, సత్యనారాయణ, విజయ భాస్కర్, సత్తురి, భిక్షం,పాయిలి శ్రీను, ఓంకారం, శ్రీరాం వెంకటేశ్వర్లు,ప్రత్యున్న పాల్గొన్నారు



# ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

**జిల్లా అధ్యక్షుడు బత్తిని భాస్కర్ గౌడ్**




నల్గొండ జూన్ 12( మనం ప్రతినిధి) : 1 ఏప్రిల్ 2010 కన్న ముందు నోటిఫికేషన్ ద్వారా నియమకాలైన ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని భాస్కర్ గౌడ్ ప్రభుత్వాలని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడుతూ 2010 పూర్వం న్యాయ బద్ధంగా నోటిఫికేషన్ వచ్చినియామకం అయిన ఉపాధ్యాయులకు ఆనాడు టెట్ ప్రస్తావన లేదని తర్వాత డి ఎస్ సి నోటిఫికేషన్లో టెట్ అర్హత అధారంగా నేనియామకాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు ఎన్ సీ టీ ఈ నిబంధనలకు అనుగుణంగా 2025 సెప్టెంబర్లో సుప్రీం కోర్ట్ తీర్పుకు సర్వీస్ ఉపాధ్యాయులు 65 రివ్యూ పిటిషన్లు వేశారని తెలిపారు. గత 30 సంవత్సరాలనుండి ఉపాధ్యాయులు ఎంపిక చేసుకున్న విషయం లో భోదిస్తున్నారని టెట్ లో మాత్రం అన్ని విషయాలు కలిపి పరీక్షలు పెట్టడం జరుగుతుందని భాషా ఉపాధ్యాయులకు, ఇతర సబ్జెక్ట్ ఉపాధ్యాయులు కూడా తమ బోధనకు సంబంధం లేని సబ్జెక్ట్ చదవి పరీక్షలు రాయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అలాంటివ్పుడుప్రత్యేకంగా టెట్ ఎన్ని సార్లు పెట్టిన ప్రయోజనం లేదనే భావన ఉపాధ్యాయుల్లో ఉందని పేర్కొన్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపుకు ప్రభుత్వాలపై యూనియన్ పోరాడుతుందని తెలిపారు. ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల రాజశేఖర్, రాష్ట్ర కార్యదర్శి ఇరుగు శ్రీరాం, రాష్ట్ర వెబ్ కన్వీనర్ కంచనపల్లివిజయ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు దోటి కిషన్ ప్రసాద్, జిల్లా కోశాధికారి సంద్యాల నర్సిరెడ్డి, మునుగోడు మండల అధ్యక్షుడు మిర్యాలమురళి, నల్గొండ రూరల్ శాఖ ప్రధాన కార్యదర్శి నిమ్మనగోటి రామకృష్ణ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీలో మహనీయుల చిత్రపటాల ఆవిష్కరణ



కోదాడ, జూన్ 12(మనం న్యూస్): మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో మన కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆదేశాలేనుశారం గ్రామ పంచాయతీ లో మన దేశ అభివృద్ధికి పాటు పడిన మహనీయుల చిత్ర పటాలను ఆవిష్కరణ చేసిన గ్రామ సర్పంచి మందుల నాగయ్య. ఇట్టి కార్యక్రమం లో సెక్రటరీ, బిల్ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.



# రేస్ కళాశాలలో డ్రగ్స్ నిరోధక అవగాహన కార్యక్రమం

కోదాడ,జూన్ 12(మనం న్యూస్) : కోదాడ పట్టణంలోని రేస్ కళాశాలలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, ఎస్ఐ సుధీర్ కుమార్ పాల్గొని విద్యార్థులకు డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చెడు అలవాట్లకు లోనుకాకుండా చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితానికే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారు కోరారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా దుబ్బాక నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు



నల్గొండ జూన్ 12( మనం న్యూస్) : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నరసింహ రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయం లో దుబ్బాక యువసేన ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు లైన్స్ క్లబ్ సభ్యులతో కలిసి ఆల్పాహారం వితరణ చేశారు. ఛాయా సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారు ఉన్నత పదవులు వరించి ముందు ముందు రాజకీయంగా ఉన్నత పదవులు అధిగరోహించాలని ఆ పరమశివుని ఆయన అభిమానులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకున్నారు. పట్టణంలో ఉన్నటువంటి నిర్మల అనాధ మానసిక వికలాంగుల ఆశ్రమం యందు అన్నదానం, ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం దుబ్బాక క్యాంపు కార్యాలయం లో భారీ కేక్ కట్ చేసి ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ముందు ముందు ఎన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ జిల్లపల్లి పరమేష్, ఆదిమల్ల శంకర్ ముంతాజ్ అలీ, సుంకిరెడ్డి వెంకటరెడ్డి చర్లపల్లి గౌతం, పగిళ్ల శివ జహంగీర్, మర్రి మదన్ పగిళ్ల రాజు, బెల్లంకొండ సురేష్, ఆకటి సైదులు, మండలి శంకర్ మనిమద్దే పరమేష్, సందీప్ బాలకృష్ణ, మంజునాథ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నా తండ్రి నుండి సంక్రమించిన వారసత్వం వాటాను కాపాడండి: రామలక్ష్మణ చార్యులు



కోదాడ, జూన్ 12 (మనం న్యూస్) :నా తండ్రి ముదుంబ వెంకట నరసింహాచార్యులు నుండి సంక్రమించిన శ్రీ దేవల్ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ అర్చకత్వ వాటాను కాపాడాలని,దేవాలయ శాఖ కమిషనర్ సహాయ కమిషనర్ ను ప్రస్తుత అర్చకులు రామ లక్ష్మణ చార్యులు కోరారు. ఈ దేవాలయ అర్చకత్వం నా తండ్రి 2004 వరకు నిర్వర్తించుకుంటూ 2004లో మరణించారు. ఈ మరణ అనంతరం దేవాలయ అర్చకత్వాన్ని చిన్నవాడనైనా నేను నిరుద్యోగి కావడంతో బాధ్యతలు నాకు అప్పగించినారు. ఈ దేవాలయం క్రింద సుమారు 8 ఎకరాల భూమిని కౌలుకి ఇచ్చుకుంటూ కుటుంబాన్ని పోషించుకోవడం జరిగింది. నాన్నకు ముగ్గురు కొడుకులు ఇద్దరూ ప్రభుత్వ ఉద్యోగులు కావడంతో అర్చకత్వ బాధ్యతలు నాకు అప్పగించడం జరిగింది. అప్పటినుండి ఇప్పటివరకు దేవాలయ అర్చకత్వాన్ని నిర్వర్తించుకుంటూ నా బాధ్యతలను నెరవేరుస్తూ దేవునికి సేవ చేసుకుంటున్నాను. 2022 దేవాలయం కింద ఉన్న భూములకు కౌలు కొంత పెరగటంతో,నా రెండో అన్నయ్య వరదస్వామి వరదాచార్యులు,ఈ దేవాలయ భూముపై కన్ను వేసి నేను చేసుకుంటున్న భూమిని లాక్కునేందుకు ఇబ్బందులకు గురిచేస్తూ, 2025 లో నేను చేసుకుంటున్న భూమిలో రెండున్నర ఎకరాల భూమిని లాక్కొని,కౌలుకి ఇచ్చుకుంటూ అనుభవిస్తున్నాడు. దీనిపై ప్రశ్నించగా నాపై చేయి చేసుకొని అనేక ఇబ్బందులు గురిచేస్తుండగా,స్థానిక అనంతగిరి పోలీస్ స్టేషన్ ఎస్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. అలాగే హైదరాబాద్ దేవాలయ శాఖ కమిషనర్ నల్లగొండ దేవాలయ సహాయ కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇప్పటికీ భూమిని తానే కౌలుకిస్తూ నాకు అన్యాయం చేస్తున్నాడు. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఈవో స్పందించి తగు న్యాయం చేయాలని కోరుచున్నాను.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత

**మండల విద్యాధికారి నకిరేకంటి రవి**



పెన్ పహాడ్ జూన్ 12 (మనం న్యూస్) :బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యతని ఎంఈఓ నకిరేకంటి రవి ఇన్చార్జి ఎస్ఐ రాములు అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్ జిల్లా కోఆర్డినేటర్ ఒగ్గు సోమన్న పిల్లల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు బాలల చట్టాలపై అవగాహన కల్పించగా ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు పిల్లలందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని ఏ ఒక్కరిని కూడా పనుల్లో చేర్చుకోవద్దని తెలిపారు అనంతరం సోమన్న మాట్లాడుతూ ఆరు నుండి సంవత్సరాలు 14 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్టప్రకారం నేరమని పిల్లలు శ్రమ దోపిడీ కి గురికాకుండా చూడాలని ప్రమాదకరమైన పనులలో పిల్లలను పనులు చేయిస్తే చట్టం ప్రకారం శిక్షలు తప్పవని, బాలలపై దాడులు ,హింసలను అరికట్టాలని తెలిపారు అనంతరం ప్లే కార్డ్స్ ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ వస్త్రం నాయక్, ప్రిన్సిపల్ కోడి లింగయ్య, ఈ హెచ్ టి యు ఎస్ వెంకన్న, సతీష్,సాగర్ రావు, ఉపాధ్యాయులు సంధ్యాల వినోద్, ఎయిడ్ సంస్థ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ ఏలేందర్, సిఆర్‌పి వహీద్, వివిధ గ్రామాల మహిళా సంఘాల సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భోజన ఏజెన్సీలకు ఉపాధ్యాయులకు శిక్షణ

## మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలి



పెన్ పహాడ్ జూన్ 12 (మనం న్యూస్) : ప్రభుత్వ పాఠశాలలు పునప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని ప్రాథమిక, ప్రాథమికొన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, భోజన ఏజెన్సీలకు బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ నకిరేకంటి రవి అధ్యక్షతన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రవి మాట్లాడుతూ భోజన ఏజెన్సీలు వంట వండేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మెనూ ప్రకారం భోజనాన్ని వండి వడ్డించాలని రుచి శుచికరంగా శుభ్రంగా వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ వంట చేయాలని వంటకు ఉపయోగించే పాత్రలు శుభ్రంగా ఉంచుకోవాలని సరుకులు నాణ్యమైనవిగాను తాజాగా ఉండే విధంగా చూసుకోవాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తగిన జాగ్రత్తలు వహిస్తూ భోజన ఏజెన్సీల విషయంలో రాజీ పడకుండా మేనూ అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థుల హాజరు నమోదు,మధ్యాహ్న భోజన స్టాక్ రిజిస్టర్, క్వాలిటీ మెయింటెనెన్స్ రిజిస్టర్, ఉపయోగించాలని మధ్యాహ్న భోజన బిల్లులు సకాలంలో ఆన్లైన్ చేసి ఎంఈఓ కార్యాలయానికి అందజేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి వస్రామ్ నాయక్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అంజయ్య, రవీంద్రబాబు, రిసోర్స్ పర్సన్ భద్రారెడ్డి పిఆర్పీ వహీద్, అన్ని గ్రామాల భోజన ఏజెన్సీలు,తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ

## జులై 1 నుండి శిక్షణ ప్రారంభం

నల్గొండ -జూన్ 12 ( మనం ప్రతి నిధి) : తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో బ్రైడ్ ఇన్స్టిట్యూట్ రాజేంద్రనగర్ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ డి.నాగరాజ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో 1, ఏసీ రిపేరింగ్,2. హౌస్ వైరింగ్,3, సీసీటీవీ ల రిపేర్ కోర్సుల్లో శిక్షణ అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. జూలై 1వ తేదీ నుండి శిక్షణ కార్యక్రమం ప్రారంభం కానుందని తెలిపారు.శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత వసతి (హాస్టల్), ఉచిత భోజనం, పూర్తిగా ఉచిత శిక్షణ సౌకర్యాలు కల్పించబడతాయని వెల్లడించారు.అదేవిధంగా శిక్షణ పూర్తయిన అనంతరం 100 శాతం ప్లేస్‌మెంట్ సహాయం అందించబడుతుందని తెలిపారు.ఈ కోర్సుల్లో చేరేందుకు ఎలాంటి సాంకేతిక అనుభవం అవసరం లేదని, ప్రాక్టికల్, థియరీ విధానాల్లో సమగ్ర శిక్షణ అందించబడుతుందని వివరించారు.ఆసక్తి గల నిరుద్యోగ యువకులు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.వివరాలకు:ఎ.ఎ.ఎఆర్పీఎస్.శీలేంద్ర మరిన్ని వివరాల కోసం 9398524699,9494963976 నంబర్లను సంప్రదించాలని కోరారు.



# గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

## కలెక్టరేట్ ముందు సిఐటియు ధర్నా

## జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం

**సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తానని హామీ**



మహబూబ్ నగర్, 12జూన్, (మనం న్యూస్) : గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు 26వేలు అమలు చేయాలని కోరుతూ తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాల అమలు పరచాలని ప్రజాప్రతినిదుల వేధింపులు ఆపాలని రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఇచ్చిన హామీలు అమలు పరచాలని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారం కార్మికులను పర్మినెంట్ చేసి కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్లవెల్లి కురుమూర్తి, ఎం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కార్మికులతో వెట్టి చేయించుకుంటున్నారని, కనీస వేతనాలు అమలు పరచడం లేదని, సర్పంచ్లు తొలగించిన వారందరినీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ తో పాటు, పిఎఫ్ ఎస్ ఐ , గ్రాటివిటీ, పెన్షన్స్ సౌకర్యాలు కల్పించాలని ,ఎవరి జీతాలు వారు అకౌంట్లో వేసి, గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు, కొన్ని గ్రామపంచాయతీలో ఒకరి జీతం ఇద్దరికీ ముగ్గురుకు పంచుతున్నారని, ఆన్లైన్లో కార్మికుల పేర్లు నమోదు చేసి, ఎవరి జీతం వారికే వేయాలని ,అందరికీ 9500 పడేటట్లు డిపిఓ గారు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి కురుమూర్తి మాట్లాడుతూ కార్మికులను బెదిరించడం మానుకోవాలని, ప్రమాదాల్లో గాయపడిన చనిపోయిన వారికి 30 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని ,10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం చేయించాలని, మట్టి ఖర్చులకు 30,000వేలు చెల్లించాలని, కార్మికుల యొక్క సమస్యలను దృష్టిలో తీసుకొని వారాంతపు సెలవులు అత్యవసర సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇందులో గ్రామపంచాయతీ నియర్ నాయకులు పాండు ,నారాయణ, మైబు, చెన్నయ్య, మల్లేష్, శ్రీదేవి, బాబు ,బాలస్వామి చంద్రమ్మ, భాగ్యమ్మ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ కె హరిప్రియ కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు, డిపిఓ ఆఫీస్ సూపరింటెండెంట్ కు వినతి పత్రం అందజేశారు. జాయింట్ కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరిస్తామని వేధింపులు ఆపుతామని, కార్మికులకు అందాల్సిన సౌకర్యాల కోసం కృషి చేస్తామని హామీనిచ్చారు.

# నేడు దళిత క్రైస్తవుల అవగాహన సదస్సు

## హాజరుకానున్న మంద కృష్ణ మాదిగ

నలగొండ -జూన్ 12 (మనం న్యూస్) : ప్రభువైన యేసుక్రీస్తు నామములో నల్గొండ జిల్లా మరియు నాగార్జునసాగర్ నియోజకవర్గ దైవ సేవకులకు సంఘ పెద్దలకు విశ్వాసులకు ఎస్ సి లుగా ఉండి ప్రభువు నందు విశ్వాసం ఉంచిన గవర్నమెంట్ ఉద్యోగస్తులకు నా యొక్క హృదయపూర్వక మైన వందనాలు తెలియజేస్తున్నాను. 13 వ తేదీ రెండవ శనివారము పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రాజ్యాంగం కల్పించిన హక్కుకై పోరాటానికి మద్దతు ఇచ్చిన పోరాట యోధుడు విచ్చేయుచున్న శుభ సందర్భంలో ఏఐసిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే దళిత క్రైస్తవుల అవగాహన సదస్సును జయప్రదం చేయవలసిందిగా మనవి చేస్తున్నాను. గనుక దళిత క్రైస్తవుల ఎస్సీ హోదా అవగాహన సదస్సుకు లక్ష్మీ గార్డెన్ హైదరాబాద్ రోడ్ నల్గొండలో జరిగే మీటింగ్ కొరకు ప్రతి సేవకుడు ప్రార్థన పూర్వకంగా దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకుని నీళ్లు రాకముందే కట్ట వేసుకునే సామెత ఉన్న విధంగా బాధ్యత కలిగి సంఘ పెద్దలను తీసుకొని స్వచ్ఛందంగా రావాల్సిందిగా ప్రభువు పేరటం మనవి చేస్తున్నాను. భారత రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ హక్కును ఇలాంటి మీటింగ్స్ ఉద్యమాల ద్వారా ఐక్యతతో కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నది. ఈ నా మాటలు మన వినికిడిలో దేవుడు దీవించును గాక!ఆమెన్. అందరికీ హృదయపూర్వక వందనాలు. ఇట్లు మీ సహోదరుడు తెలంగాణ క్రిస్టియన్ రైట్స్ ఆర్గనైజేషన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు మరియు నాగార్జునసాగర్ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు సంద్యాల ఎలీషా రావు.

# నిరుపేద ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఆసరా

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ

కల్వకుర్తి రూరల్, జూన్ 12 (మనం న్యూస్) : నిరుపేద ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి షాదీముబారక్ పథకాలు ఎంతో ఆసరానిస్తాయని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం కల్వకుర్తి పట్టణానికి చెందిన 37 మంది లబ్ధిదారులకు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 89 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం ఇప్పటికే ఎన్నికలో ఇచ్చిన హామీలను అమలు చేస్తు ప్రభుత్వం పై అదనంగా భారం పడుతున్నా పథకాలు, అమలు చేస్తున్న గణత కాంగ్రెస్ పార్టీ ది సిఎం రేవంత్ రెడ్డి ది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో జనార్ధన్, తహశీల్దార్ ఇబ్రాహీం, కాంగ్రెస్ నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, పుస్తకాల రాహుల్, అశోక్ రెడ్డి, బల్ రెడ్డి,కౌన్సిలర్, మార్కెట్ కమిటీ సభ్యులు, మండలానికి చెందిన గ్రామ పంచాయతీ సర్పంచ్, పార్టీ కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నల్గొండ ఆర్టీసీ రీజినల్ మేనేజర్ గా జ్యోత్స్న



నల్లగొండ -జూన్ 12 మనం న్యూస్) : నల్గొండ ఉమ్మడి జిల్లా ఆర్టీసీ రీజినల్ మేనేజర్ గా టి జ్యోత్స్న శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నిజామాబాద్ నుండి బదిలీ పై ఆమె నల్గొండకు వచ్చారు. నల్గొండలో రీజియన్ మేనేజర్ గా పనిచేసిన జానీరెడ్డి హైదరాబాద్ కు బదిలీ అయ్యారు.